నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
మంగళవారం | 20 ఫిబ్రవరి 2024 | పేజీలు 8



రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసిన

## మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మాజీ ఎంపీ టీ.జీ వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలో ఈనెల 17వ తేదీ న్యూ మహారాష్ట్ర సదన్ లో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా చేసిన అత్యుత్తమ కృషికి గాను సంసద్ మహారత్న అవార్డు అందుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది మిగతా 2లో




**కర్నూల్ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**

భారతీయ ఐటీ పరిశ్రమను బలోపేతం చేయడం, దేశీయ ఐటీ మార్కెట్ వృద్ధికి దోహదపడటానికి కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కర్నూలు (IIITDM కర్నూలు) విద్యా సంస్థ కీలక పాత్ర వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలకు కావలసిన సాంకేతికతలు మిగతా 2లో

# కర్నూలు ఐఐఐటిడిఎమ్ నేడు జాతికి అంకితం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ




శ్రీశైలంలో భక్తుల రద్దీ

జగనన్న కాలనీలో

## ప్రమాదాల అంచుల్లో ప్లాట్లు

- భయాందోళనలో గృహ నిర్మాణ లబ్ధిదారులు
- విద్యుత్ స్తంభాలను తొలగించి... మరోచోట ప్లాట్లు కేటాయించాలి
- నిర్లక్ష్యపు నీడలో రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్:**

పత్తికొండ పట్టణంలో అర్హులైన పేదలకు కేటాయించిన జగనన్న ఇళ్లస్థలాల్లో 33కెవి హైహోల్టేజీ, విద్యుత్ స్తంభాలు, తీగల నడుమ ప్లాట్లు ఉండడంతో లబ్దిదారులు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక పట్టణ శివారులో ఆదోని పట్టణ రహదారి ప్రక్కన 150 సర్వే నెం.లో అర్హులైన లబ్దిదారులకు జగనన్న లే అవుట్ ఏర్పాటు చేశారు. ఆ లే అవుట్‌లో 33కేవి హైవోల్టేజీ విద్యుత్ స్తంభాల తీగలు వేలాడుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను, విద్యుత్ తీగలను తొలగించి గృహ నిర్మాణాలు తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సంబంధిత రెవిన్యూ, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందికి పలు మార్లు విన్నవించుకున్నా, అధికారులకు అర్జీలు ఇచ్చినా ఏటువంటి ఫలితం లేకుండా పోయిందని, సంబంధిత కార్యాలయాల చుట్టు ప్రదిక్షణలు చేస్తున్నా, అధికారులు పట్టించుకోకుండా మిగతా 2లో



జగనన్న ప్లాట్లలో విద్యుత్ స్తంభాలను చూపిస్తున్న లబ్దిదారుడు

జర్నలిస్టులపై దాడి అంటే

## ప్రజాస్వామ్యంపై దాడే..!




కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

- కవరేజ్‌కి వెళ్ళిన ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపై వైసీపీ మూకలు దాడి చేయడం దుర్మార్గం
- ప్రజాస్వామ్యానికి ఇది ప్రమాదకరం
- దాడి చేసిన గుండాలపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి
- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా, కలెక్టర్‌కు వినతి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**

నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టుల పైన దాడులు చేయడం అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనని టీడీపీ కర్నూల్, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు, మల్లెల రాజశేఖర్, పాణ్యం టిడిపి ఇన్చార్జ్ గౌరు చరిత, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్నాథం, ఐజేయు జాతీయ సమితి సభ్యులు జి కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవ అధ్యక్షులు మిగతా 2లో

భారీ ఎత్తున

### కర్ణాటక మద్యం పట్టివేత..!

3లో

అప్పులబాధతో

### రైతు ఆత్మహత్య

8లో

అనుచరుల నిర్ణయమే

## నా నిర్ణయం

- బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:**

తన వెంట ఉండి నడిచే అనుచరుల నిర్ణయమే నా నిర్ణయమని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని బైరెడ్డి ఫంక్షన్ హాల్లో తన అనుచరులతో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల నష్టపరిచారన్నారు. ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదన్నారు. గతంలో రూ.200లు కరెంటు బిల్లు వస్తే ఇప్పుడు రూ.2వేలు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చర్యలతో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందన్నారు. ఈ సమావేశంలో తెలుగదేశం పార్టీకి అనుకూలంగా బైరెడ్డి అనుచరులు నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తమ నాయకుడిని పాణ్యం టీడీపీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించాలని కోరారు.



మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

సూర్య



### రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసిన

## మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు సంసద్ మహారత్న అవార్డు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాన్ని అందజేసారు. 2019 నుంచి 2022 వరకు ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా అత్యుత్తమ సేవలు అందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్కు ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ అనే సంస్థ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ చేతుల మీదుగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అందుకున్న విషయం తెలిసిందే .ఈ నేపథ్యంలో రాజ్యసభ మాజీ సభ్యులు వెంకటేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ను మర్యాదపూర్వకంగా కలిసి ఆమె చే అభినందనలు, ప్రశంసలు అందుకున్నారు

## జగనన్న కాలనీలో ప్రమాదాల అంచుల్లో ప్లాట్లు

(మొదటిపేజీ తరువాయి)


విద్యుత్ స్తంభాల మధ్య ప్లాట్లు

కాలయాపన చేస్తున్నారన్నారు. విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఎన్నిసార్లు కలిసి విన్నవించుకున్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని లేనిపక్షంలో జగనన్న కాలనీలో ఎక్కడైనా మరోచోట ప్లాట్లు ఇవ్వాలని రెవిన్యూ, హౌసింగ్ శాఖ అధికారులవద్ద విన్నవించుకున్నామన్నారు. జగనన్న కాలనీ ఏర్పాటు చేసి ఇళ్లస్థలాలను మంజూరు చేసినప్పటి నుండి సంబంధిత కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగినా అధికారుల స్పందించడం లేదని వాపోయారు. ప్రమాద అంచుల్లో ఉన్న ప్లాట్లలో గృహ నిర్మాణాలు చేపడితే ప్రమాదానికి ఎదురు వెళ్లడమేనని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు తొలగించాలని, లేనిపక్షంలో జగనన్న కాలనీలలో మరోచోట ఇళ్లస్థలాలను కేటాయించి ఇంటి నిర్మాణాలకు మంజూరు చేసి న్యాయం చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## పొన్నాపురంలో సమరానికి సంసిద్ధం


పొన్నాపురం కాలనీలో స్వాగతం పలుకుతున్న అభిమానులు, కార్యకర్తలు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శివారులోని పొన్నాపురం కాలనీకి చెందిన వడ్డే జనార్ధన్, మున్నా, జగదీష్, ముద్దం నాగనవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి బాటలు వేసింది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని గత 20ఏళ్లుగా ఎమ్మెల్యే కుటుంబం నంద్యాలను దోచుకోవడం తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. నంద్యాల ప్రజల ఆశీస్సులు తమ కుటుంబానికి మెండుగా ఉన్నాయని ఈసారి తప్పకుండా నంద్యాలలో టీడీపీ జెండాను ఎగురవేసేందుకు మీ అందరి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, న్యాయవాది తులసిరెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్, సుధాకర్, పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి తెలుగుదేశం మేనిఫెస్టోను పంపిణీ చేశారు.

## మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### – జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కలెక్టరేట్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్య విభాగం, సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మతు పనులను, పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరమ్మతు పనులన్నీ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్‌మో మధుసూదన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ ఉన్నారు.

### కర్నూలు ఐఐఐటిడిఎమ్

## నేడు జాతికి అంకితం

(మొదటిపేజీ తరువాయి)

మరియు సాంకేతిక నిపుణులను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఈ ఇన్స్టిట్యూషన్ ను స్థాపించారు. క్యాంపస్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు జాతికి అంకితం చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కర్నూలు (IIITDM కర్నూలు) క్యాంపస్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు జాతికి అంకితం చేయనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ సోమయాజులు తెలిపారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ (MoE) ద్వారా ఈ సంస్థను ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జగన్నాథగట్టు కొండపై 151.51 ఎకరాల్లో ఈ క్యాంపస్‌ను నిర్మించారన్నారు.

**సంస్థ నిర్మాణం, వసతులు :** రూ. 296.12 కోట్ల కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో 16 తరగతి గదులు, 22 ప్రయోగ శాలలు, లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, 3 సెమినార్ హాళ్లు, 4 హాస్టళ్ల, 2 మెస్ బ్లాక్‌లు, డైరెక్టర్ బంగ్లా, 20 ఫ్యాకల్టీ క్వార్టర్‌లు, 2 రెండు సబ్‌స్టేషన్లు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లతో పాటు 1260 మంది విద్యార్థులకు వసతి కల్పించేందుకు క్యాంపస్ అభివృద్ధి చేయబడింది. అన్ని భవనాలు కొండ భూభాగాన్ని ఉపయోగించడం ద్వారా సహజ కాంతి, వెంటిలేషన్‌తో చక్కగా రూపొందించబడ్డాయి. ఇన్ని ట్యూషన్ కట్టడంలో అన్ని నిబంధనలను అత్యుత్తమ ప్రామాణిక కొలమానాలతో నిర్మించడం వలన 5-నక్షత్రాల GRIHA ధృవీకరణను పొందింది.

**కోర్సులు, ప్లేస్మెంట్స్ :** IIITDM కర్నూలు క్యాంపస్‌లో నాలుగు (4) అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, 6 పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు మరియు Ph.D ప్రోగ్రామ్‌ల లో మొత్తం 907 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల దేశీయంగా సగటు CTC రూ. 7.522 లక్షలు ప్యాకేజీ, రూ. 30 లక్షలు గరిష్ట ప్యాకేజీ మరియు అంతర్జాతీయంగా అత్యధికంగా 1.3 కోట్ల ప్యాకేజీ సాధించడం తో ఈ ఇన్స్టిట్యూషన్ ఉత్తమ సంస్థగా నిలిచింది.

**ఫ్యాకల్టీ, పరిశోధన ప్రాజెక్టులు :** ఇన్‌స్టిట్యూట్‌లో 40 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ, 10 మంది అనుబంధ ఫ్యాకల్టీ, 1 ప్రొఫెసర్ ప్రాక్టీస్, 19 మంది రెగ్యులర్ నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు ఔట్‌సోర్సింగ్ మరియు సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు. ఇన్స్టిట్యూట్ ప్రస్తుతం 843.56 లక్షల రూపాయల విలువైన అనేక పరిశోధన ప్రాజెక్టులను అమలు చేస్తోంది, దీనితో పాటుగా 14 పేటెంట్ల ఇన్‌స్టిట్యూట్‌కు మంజూరు అయినవి, ప్రసిద్ధిగాంచిన 12 రకాల పరిశ్రమలు, విద్యాసంస్థలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. వీటితో పాటుగా ప్రఖ్యాతిగాంచిన జర్నల్స్/కాన్ఫరెన్స్‌లలో 263 పేపర్‌లను ఇన్స్టిట్యూట్ లోని ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు ప్రచురించారు. ప్రస్తుత పరిశ్రమ సంబంధిత డొమైన్‌ల సవాళ్లను పరిష్కరించడానికి 5G యూజ్-కేస్, IoT, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, డ్రోన్‌లు, రోబోటిక్‌ల ల్యాబ్‌లను కూడా ఇన్ని ట్యూట్ ఏర్పాటు చేసింది. అదనంగా AI, ML, IoT మరియు బిగ్ డేటా అనలిటిక్స్‌పై నైపుణ్యాన్ని అందించడానికి ప్రముఖ ఎలక్ట్రానిక్ దిగ్గజ కంపెనీ Samsung వారి సౌజన్యంతో ఇన్నోవేషన్ క్యాంపస్ ల్యాబ్‌ను కూడా ఇన్స్టిట్యూట్ లోపల ఏర్పాటు చేయడం జరిగింది.

## జర్నలిస్టులపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడే..!

(మొదటిపేజీ తరువాయి)



కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్వీ సుబ్బయ్య, జిల్లా అధ్యక్షుడు ఈఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, సీనియర్ ఆంధ్ర జ్యోతి డెస్క్ ఇన్చార్జి నవీన్, నాయకులు సురేష్, హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, మధు అన్నారు. అనంతపురం జిల్లా, రాప్తాడు లో ఆదివారం జరిగిన సిద్ధం సభ కవరేజ్ కి వెళ్ళిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శ్రీ కృష్ణ పై వైసీపీ మూకలు విచక్షణారహితంగా కర్రలతో, కాళ్లతో, చేతులతో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంగతి తెలిసిందే. శ్రీకృష్ణ పై దాడి నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ, సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సిఐటియు, ఏఐఎస్ఎఫ్, రాయలసీమ విద్యార్థి సంఘం, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ పార్టీ ప్రజా సంఘాలు మద్దతి ఇచ్చి ధర్నాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో శాసన, న్యాయ, పరిపాలన విభాగాలు మూడు స్తంభాలు అయితే.. నాలుగో స్తంభం మీడియా అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగంలోని నాలుగు వ్యవస్థలపై దాడులు చేశారన్నారు. ముఖ్యంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే మీడియాపై ఇటీవల కాలంలో దాడులు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు. తన తప్పులను ఎత్తి చూపిస్తే జీర్ణించుకోలేని జగన్ ఆ పార్టీ నేతలు జర్నలిస్టుల పైన దాడులకు తెగబడుతున్నారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అన్ని వ్యవస్థలను బెదిరించి తన గుప్పెట్లో పెట్టుకొని అందరినీ భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిన్న రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో కవరేజ్ కి వెల్లిన ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై విచక్షణా రహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. దాడులతో నిజాలను రాయకుండా అనిచి వేయలేరన్న విషయాన్ని జగన్ గుర్తించుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే అధికార ప్రతిపక్ష పార్టీలు తెలుసుకోవాలని, జర్నలిస్టుల పైన ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నించారు. ఈ సంస్కృతి మంచిది కాదని, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని హెచ్చరించారు. ప్రజాస్వామిక వాదుల వద్ద ఈ దాడులను ఖండించాలని కోరారు. ఇంత పెద్ద దాడి జరిగిన సీఎం జగన్ ఇప్పటివరకు స్పందించకపోవడం చూస్తే ఆయన వైఖరి ఏంటో తెలిసిపోతుందన్నారు. దాడులతో నిజాలను వెలుగులోకి రాకుండా అణచివేయలేరని, పెద్ద పెద్ద నియంతలే కాలగర్భంలో కలిసిపోయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు. సీఎంకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే శ్రీకృష్ణ పై దాడి చేసిన వారి మీద హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అప్పటికి స్పందించకపోతే చలో తాడేపల్లి కూడా చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ సృజన కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర అధ్యక్షుడు రామకృష్ణ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్ర శేఖర్, టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు హనుమంతరాయ చౌదరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సోమన్న, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఏబీఎన్ సుంకన్న, 99టీవీ మస్తాన్, నాగేంద్ర ప్రసాద్, మల్లికార్జున, ఆంధ్ర జ్యోతి డెస్క్ సిబ్బంది మనోహర్, తుంబల్, రామయ్య, జయరాం, కెమెరామెన్ లు శేషఫణి, వీరేశ్, మోహన్, శేఖర్, రామ్మోహన్, సురేంద్ర, నాగేష్, ఫోటో జర్నలిస్టులు సుబ్రమణ్యం, అంజి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆలయాల అభివృద్ధికై కృషి చేస్తాం

★ గురజాల శ్రీ రామలింగేశ్వర ఆలయానికి మహర్ధశ
★ రూ. 1.25 కోట్ల ప్రభుత్వ నిధులతో పుణఃనిర్మాణం
★ భూమి పూజలో ఎమ్మెల్యే ఎర్రకోట, సమన్వయకర్త బుట్టా





**నందవరం (ఎమ్మిగనూరుప్రతినిధి) మేజర్‌న్యూస్ :** జిల్లాల విభజన జరిగాక కర్నూలు జిల్లాలో పుణ్యక్షేత్రాలు చెప్పుకోతగ్గవి ఒక మంత్రాలయం మాత్రమే అని అలానే ఎంతో చరిత్ర ఉన్న నందవరం మండలం గురజాల శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణం చేపట్టి ఇదే కోవలోనే ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం అని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుకలు పేర్కొన్నారు. సోమవారం దేవాదాయ శాఖ నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.25 కోట్లతోను ఆలయ పుణఃనిర్మాణం కోసం భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ త్రేతా యుగం నాటి చరిత్ర కలిగి ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయం అభివృద్ధికై ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయం అన్నారు బుట్టా .. ఆలయాల అభివృద్ధికి జగనన్న సహకారం చెయ్యడ ం జరుగుతుందన్నారు. ఇంకా జిల్లాలో ఎక్కడైనా మహోన్నత చరిత్ర కలిగిన ఆలయాలను కూడా అభివృద్ది బాటలోకి తీసుకు రావడానికి కృషి చేస్తాం అన్నారు.. ఈ లౌకిక వాద భారతావనిలో అన్ని మతాలకు సంబందించిన పార్థనాలయాలు ఉంటాయన్నారు.. గతంలో దేశంలో జరిగిన పాలనలను అనుసరించి మతాలు ముందుకు పోయ్యాయని పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఓ పార్టీ మాత్రం మతం ముసుగులో రాజకీయాలు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే ఎర్రకోట కేంద్రం కనుసన్నల్లో ఉన్న ఓ దార్మిక సంస్థపై వాక్యానించారు. ఇక్కడ అన్ని మతాలకు సమానమైన ప్రాథమిక హక్కులు ఉన్నాయన్నారు. అదే దారిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడి వారిని అక్కడనే గౌరవించడం జరుగుతుందన్నారు. ముందుగా ఆలయ కమిటి, కార్యనిర్వహణ అధికారి దినేష్, పురోహితులు వారిని పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. భూమిపూజా కార్యక్రమంలో బుట్టా రేణుక, నీలకంఠ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంఠ, నరసింహారెడ్డి, గంగాదరరెడ్డి, ప్రతాప్‌రంగయ్య, శరత్‌కుమార్, వీరస్వామి, పరమేష్, హజ్‌బోర్డు సభ్యులు ఎస్ అతావుల్లా, మండల కో- అప్షన్ మెంబర్ షేకహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కిడ్నాప్‌కు పాల్పడ్డ నిందితులు అరెస్ట్

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో 11 సంవత్సరాల చక్రధర్ అనే బాలుడిని ఈనెల 15న కిడ్నాప్ చేసిన సంఘటనలో నిందితులు వెంకట లక్ష్మమ్మ ,సుధాకర్‌లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వారి ని కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఆళ్లగడ్డ పట్టణ సీఐ రమేష్ బాబు తెలిపారు. సోమ వారం ఆయన విలేకరుల ఎదుట కిడ్నాప్ కు పాల్పడ్డ నిందితులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకట లక్ష్మమ్మ తన దూరపు బంధువులైన భూపాల్ ,భూదే విల దంపతులకు అప్పు ఇవ్వడం జరిగింది. ఎన్ని రోజులైనా తనకు అప్పు చెల్లించకపో వడంతో అప్పు చెల్లించాలని లేకుంటే మీ ఇంటిని నాకు రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉన్న ఒక



కిడ్నాపర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఇల్లు నీకు అప్పులోకి ఇస్తే నా కుటుంబం, నా ఒక్కగానొక్క కుమారుడి పరిస్థితి ఏంట ని భూపాల్ ఆమెతో వాపోయారు. దీంతో ఆమె చక్రధర్‌ను స్కూలుకు వెళుతుండగా మాయమాటలు చెప్పి సుధాకర్‌అనే వ్యక్తితో కలిసి కారులో కిడ్నాప్ చేయడం జరిగింది. కారులో మైదుకూరు సమీపంలోని కొండ ప్రాంతాల్లో చక్రధర్ ను గొంతు నులిమే ప్రయత్నం చేయడం, దీంతో చక్రధర్ అప స్మారక స్థితిలో వెళ్లడం జరిగింది .చక్రధర్ మరణించారని వెంకటలక్ష్మి కారులో నుండి ఆ బాలుని పడ వేసి పారి పోవడం జరిగిం ది. కాసేపటికి స్పృహలోకి వచ్చిన చక్రధర్ బయటికి వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఆపడంతో అందులోని ప్రయాణి కుల ద్వారా తన సమాచారాన్ని తన తండ్రి కి తెలపడం జరిగింది.దీంతో తండ్రి భూపా ల్ ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆచూకీ చేశారు. వెంటనే నిందితుల ఆచూకీ కోసం సీఐ బృందం గాలింపు చేపట్టారు. సోమవారం వారిని, వారు కిడ్నాప్‌కు ఉపయోగించిన కారును అదుపులోకి తీసుకోవడం జరిగిం దని, విచారించి కోర్టు ఎదుట హాజరు పరుచనున్నట్టు సీఐ తెలిపారు.

# విద్యార్థి ఆత్మహత్య పై కొనసాగుతున్న విచారణ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి ఇర్ఫాన్ ఆత్మహత్యపై విచారణ కొనసాగుతోంది. సోమవారం ఆర్‌ఐఓ గురువయ్యశెట్టి, డీసీపీవో శారద కళాశాలలో విచారణ చేశారు. ఈ సందర్భంగా డీసీపీవో శారద మాట్లాడుతూ యాజమాన్యం ద్వారా సమాచారం తెలుసుకుం టున్నామని, తోటి విద్యార్థులు విద్యార్థి చనిపో యినప్పటి నుంచి రూమ్‌లో లేని కారణంగా విచారణ ఆలస్యమవుతుందన్నారు. త్వరలో అన్ని వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణను వివరణ కోరగా ఇర్ఫాన్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియడం లేదని, విద్యార్థి మంచివాడని తెలపడం కొసమెరుపు..



విచారణ నిర్వహిస్తున్న డీసీపీవో

# జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** వైసీపీ సిద్ధం సభలో ఫోటోగ్రాఫర్ క్రిష్ణపై దాడి చేయడం హేయ మైన చర్య అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు, రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం మాదిగ విమర్శించారు. సోమవారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. డ్యూటీలో ఉన్న జర్నలిస్టుపై దాడి చేయడం అమానుషమన్నారు.

# గౌలీగేరికి చెందిన యువతి అదృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని గౌలీగేరికి చెందిన శీల గోపాల్ కుమార్తె అపర్ణ అనే యువతి అదృశ్యమైనట్లు 3వ పట్టణ పోలీసులు తెలిపారు. అపర్ణ గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న గాయత్రి జూనియర్ కళాశాలలో అకౌంటెంట్‌గా పనిచేస్తోంది. ఈ నెల 18వతేదీన కళాశాలకు వచ్చిన యువతి ఆ రోజు నుంచి కనిపించడం లేదని తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు 3వ పట్టణ పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వసుధా ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** వసుధా ఫౌండేషన్ ఛైర్మెన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహ కారంతో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జోలాపురం గ్రామానికి చెందిన రాజమ్మకు 10వేల రూపాయలు, నంద్యాల పట్టణానికి చెందిన గౌస్ మొహిద్దీన్‌కు 10వేల రూపాయలు, బనగానపల్లె పట్టణానికి చెందిన పఠాన్ హసన్ ఖాన్ 10వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ వసుధా ఫౌండేషన్ సహకారంతో కులమతాలకు అతీతంగా పేదవారికి ఆర్థిక సహకారం అందించడం జరుగుతుం దని అలాగే గతంలో కూడా కొన్నివేల పుస్తకాలు స్కూల్ పిల్లలకు అందించడం జరిగిందని పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం కరోనా కష్టం కాలంలో దాదాపు 10మందికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీరాపురం భాస్కర్ రెడ్డి, టీచర్ నాగరాజు, వార్డు మెంబర్ నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ కోశాధి కారి, అబ్దుల్లా ఖాదర్, తపాల దస్తగిరి, సుధాకర్, బాలరాజు, తిరుమలయ్య, పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం..



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరులో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని కెనరా బ్యాంకు-1 మేనే జర్ శశి భూషణ్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వ ర రావులు సోమవారం ప్రారంభిం చారు. ఈసందర్భంగావారు మాట్లా డుతూ ప్రజలందరూ అర్థిక అక్ష రాస్యత పెంపొందించుకోవాలని, రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంకు వారి సౌజన్యంతో, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారని తెలిపారు. ఈ కేంద్రాల సేవలను ఉపయో గించుకొని అందరూ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. బ్యాంకులో అందిం చే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, బీమా పథకాలను, సద్వినియోగం చేసుకొని ఆర్థి కంగా అభివృద్ధి చెందాలన్నారు .సీనియర్ కౌన్సిలర్ మధవ కృష్ణ, దుర్గన్న, జహీరా బేగం పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఛత్రప తి శివాజీ మహరాజ్ జయంతిని పాములపాడులో ఘనంగా నిర్వ హించారు. పరిపాలనలో హిందు వులపట్ల నిరంకుశంగామత మార్పి డి కొనసాగుతున్న సందర్భంలో హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువ తో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం బీకరమైన యుద్ధాలు చేసి రాజుల నుంచి హిందువుల ను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. పెద్ద వెంకటేశ్వరరావు నాగ భూషణ్ రావ్ సురేష్ రావు రామచంద్రారావు గోపాలరావు రాఘవేంద్రరావు శ్రీనివాస రావు చంద్రశేఖర రావు రాజేష్ నాగేశ్వరరావు జితేంద్రరావు లక్ష్మణరావు పాల్గొన్నారు.



# భారీ ఎత్తున కర్ణాటక మద్యం పట్టివేత

**సెబ్ దాడుల్లో 100 మద్యం బాక్సులు పట్టివేత**

**మొత్తం సీజ్ చేసిన విలువ ... రూ.8.60లక్షలు**

**ట్రాక్టర్..3 సెల్ ఫోన్‌లు సీజ్**

**ఇద్దరు అరెస్టు. మరో ఐదు మంది పై కేసు నమోదు**

**ఎమ్మిగనూరు ప్రతినిధి. మేజర్ న్యూస్ :** కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు.. ఈ దాడుల్లో కర్ణాటక అక్రమ మద్యం భారీగా పట్టుబడింది.. ఏకంగా 100 పెట్టెలు.. 90 ఎం ఎల్ పెట్రా ప్యాకెట్లలో 9600 లీటర్ల మద్యం ఉంటుందని అం చనా వేశారు.సోమవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సమా చారం అందుకొని కాపు కాసిన ఎమ్మిగనూరు సెబ్ అధికారులకు మంత్రాలయం మండలము, తుంగభద్ర గ్రామము నుండి నారా యణ పురం వెళ్లే దారిలో గల రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తనికీలు చేయుచుండగా ట్రాక్టర్లో ఒరిజినల్ ఛాయస్ విస్కీ టెట్రా ప్యాకెట్లతో అక్రమ రవాణా అవుతున్న ట్రాక్టర్ పై అనుమానం వచ్చి పూర్తిగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో ట్రాక్టర్ లో రవాణా అవుతున్న కర్ణాట క మద్యం భారీఎత్తున స్వాధీనం చేసుకొన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ తో పాటు,మరొక వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. అక్రమం మద్యం ను సరఫరా చేయించుకునే మరో 5 మంది వ్యక్తులను కూడా



ఈ కేసులో చేర్చడం జరిగినది. అని సెబ్ సీఐ వెల్లడించారు. క్రైమ్ నెంబర్ 53/2024ఏ 1. బోయఈరన్న కాచపురం,ఏ 2 కాచపురం రాజశేఖర్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం మొత్తం 9600 లీట ర్‌లు ఒరిజినల్ ఛాయస్ విస్కీ పట్టుబడింది. ఈ దాడులలో సీఐ భార్గవ రెడ్డి, ఎస్ ఐ.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్స్ లక్ష్మన్న, నరసింహారెడ్డి, భరత్, ఇంటెలిజెన్స్ టీం నరసింహులు, సోమశేఖర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు. వారి మద్యను పట్టుకున్న సెబ్ అధికారులను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, సబ్ సుపరిండెంట్ లు అభినందించారు.

# రూ. 40 లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 40 లక్షలతోగ్రామ మేజర్ సర్పంచ్ టీడీపీ నాయకురాలు హైమావతి గ్రామం లో సలు వీదుల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల కు సోమవారం భూమిపూజా కార్యక్రమం లో చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గ్రామంలో పలు విధుల్లో సీసీరోడ్డుబీ డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని అయితే ఇన్నిరోజులు నిధులు లేని కారణంగా పనులు చేపట్టలేదని ఇక విడు దల అయిన నిధులతో గ్రామాభివృద్ధి పను లు చేపడుతున్నట్లు. తె లిపారు. గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ ఈవో సతీశ్ కుమార్, టీడీపీ నాయకులు టౌన్ ప్రెసిడెం ట్ రమేష్‌యడు అడ్వకేట్ చంద్రశేఖర్, వెంక టేశ్వర్లు, దరగలమాబు, కొత్తింటి ఫక్రుద్దీన్, తిరుపతయ్యానాయుడు, శ్రీధర్, రంగస్వామి నాయుడు, నూరహమ్మద్, భారతం రహుతుల్లా, వినోద్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

# వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోండి

**– జెడ్పి ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** వేసవిని దృష్టి లో పెట్టుకొని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. కొలిమి గుండ్లలోని ఎంపీడీవో కార్యాలయంలో మం డల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్.పి ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యం, వైద్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించి తగు సూచనలు అందజేశారు. అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన విషయాలను గ్రామాలకు వెళ్లి సర్పంచ్‌లతో, ఎంపీటీసీలతో చర్చించి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గ్రామాల్లో ప్రజలకు కావాలసిన అవసరాలు గుర్చి అధ్యయనం చేసి వాటి పరిష్కా రానికి చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే ఎమ్మెల్యే, జెడ్పి ఛైర్మెన్, ఎంపీపీ, ఎంపీడీవో మొద లగు వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పైపులైన్ల లీకేజీలు, త్రాగునీరు వృధా తది తర అంశాలపై ప్రజల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని పిల్లలు కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు.ఉప ఎంపీపీ శనివారం కృష్ణా రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ,అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎర్రబోతుల పాపిరెడ్డి

# అవగాహన సదస్సు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సోమవారం ఏ.ఓ. పవన్ కుమార్ అధ్యక్షతన పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థవారు మండల రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ఆయిల్‌ఫామ్ సాగులోయాజమాన్యం పద్ధతులు మెలకువ ల గురించి రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల రైతులందరూ బి.ఎం. కిసాన్ లబ్ది కొరకు బ్యాంకు అకౌంటుకు అథార్ ఖచ్చితం గా లింకు చేసుకోవాలని రైతులను కోరారు. కోరమండల్ అగ్రానమిస్టు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నానోడిఏపి యొక్క ఆవశ్యకత ఉపయోగాలపై రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఫీల్డు అసిస్టెంట్లు మౌనిక, సూర్యతేజ, ఆర్. బి.కె. ఇంచార్జీలు వెంకటశివ, రామకృష్ణ, అబ్బర్, లక్ష్మిప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

# బాధ్యులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి..


తీవ్రంగా ఖండించిన వెల్దుర్తి ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా,రాప్తాడు వద్ద గత ఆదివారం నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు పిరికిపద చర్యని వెల్దుర్తి ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు షేక్ అమిర్ భాష పేర్కొన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహసిల్దార్ అనంతచారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ విది నిర్వహణలో ఉన్న పోటో గ్రాఫర్ పై దాడిచేయడం అత్యంత బాధాకరమ న్నారు. ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలన్నారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని షేక్ అమీర్ భాష డిమాండ్ చేశారు.జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా పలు రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటుంటారు. జర్నలిజం వారి వృత్తి , దానిని రాజకీయ కోణంలో చూడడం సరికాదన్నారు. భవిష్యత్ లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్టులు రాజశేఖర్, దస్తు, సుదర్శన్ రెడ్డి, తాజ్ బాబా, చంద్రశేఖర్ ,రాజు, మారెన్న, శేఖర్, ఓమేంద్ర బాబు, ఈశ్వరయ్య,అంజి,హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు లో ఈ నెల 18వ తేదీన ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారంబనగానపల్లె పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడికి నిరసనగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ రవీంద్రారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు, కోవెలకుంట్ల ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీనివాసులు, ఈనాడు వెంకట రాముడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె డివిజన్ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి సూర్య నర్సింహారెడ్డి ,కార్యదర్శి స్వతంత్ర న్యూస్ షాషావలి, మండల అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు ఎం రఘు



రామిరెడ్డి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సిటీకేబుల్ రఘురామిరెడ్డి, నేను సైతం మధు, మా వారధి బాలయ్య, ఏబీఎన్ రమణ, ఈనాడు నగేష్, 10టీవీ శ్రీకాంత్ , రాజ్ న్యూస్ వేణుగోపాల్ రెడ్డి, మనోహర్ సుధాకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా అభివృద్ధి చెందాలి

– సేవా రంగంలో ముందుండాలి
– ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్


మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు విట్టా రమేష్

**ఆస్పరి,మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యులు విద్యాపరంగా, వ్యాపారంతోపాటు రాజకీయంగా అభివృద్ధి చెంది సేవారంగంలో ముందుండాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు విట్టా రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆస్పరి మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బద్రీనాథ్, సెక్రటరీ వినోద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు ప్రతి రంగంలో ముందు వరుసలో ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎంత దూరంలో ఉన్న కూడ 5 సంవత్సరాలకొక్కసారి తమ ఓటును ఖచ్చితంగా వేయాల్సిన బాధ్యత ఆర్యవైశ్యులపైన ఉందన్నారు. వ్యాపార రంగంలో ముందుంటామేగాని ఎన్నికలు వచ్చే సమయానికి వెనకడుగు వేయకుండా ముందడుగేసి మన బలాన్ని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రజలకు సేవలు చేయడంలో ఆర్యవైశ్యులందరూ ముందుకు రావాలన్నారు. వాసవీ మాత కుల దైవమని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. సంఘం ఒక బాధ్యతంగా ఉంటుందని, రాష్ట్ర మొత్తం మన సంఘం తరుపున విద్యకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి అవకాశాలను కల్పించడంలో మన సంఘం ఎంతో కృషి చేస్తోందన్నారు. దేశం కోసం మనం ఏది ఇస్తే మనకు అది ఇస్తుందని, దానిని దృష్టిలో పెట్టుకొని దేశాభివృద్ధిలో కూడ భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడ ఆర్యవైశ్య కుటుంబాల్లో 100శాతం ఓటింగ్ జరగాలని మరోసారి గుర్తు చేశారు. ఆయుష్మాన్ కార్డు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దేశంలో ఎక్కడైనా రూ. 5లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని, ఈ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విట్టా రమేష్‌కు పూలమాలలు వేసి శాలువలతొ౦ట ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మండలి ప్రెసిడెంట్ మిరియాల వినీత, సెక్రటరీ రుక్మిణి, ఆస్పరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, వైస్‌ప్రెసిడెంట్ ఆనంద్, మణికంఠ, సెక్రటరీ పవన్ కుమార్, కోశాధికారి సుధాకర్, సహాయ కోశాధికారి రఘురాం, మహిళా మండల అధ్యక్షురాలు సులోచన, సెక్రటరీ సుహాసిని, కోశాధికారి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ విధ్వంసకర పాలనపై చర్చకు సిద్ధం

– టీడీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బీటీనాయుడు సవాల్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేయాల్సిన విధ్వంసం అంతా చేసి ఇప్పుడు సిద్ధమని సభలు పెడుతున్నాడని, వైఎస్.జగన్ విధ్వంకర పాలనపై కర్నూలు కొండారెడ్డిబురుజు దగ్గర సీఎం జగన్, వైసీపీ మంత్రివర్గ సహచరులు చర్చకు సిద్ధమని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీటీనాయుడు సవాల్ విసిరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కర్నూలు పార్లమెంటు యువత నూతన కో–ఆర్డినేటర్ ఎ.సి.శ్రీకాంత్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీనాయుడు మాట్లాడుతూ సీఎం ప్రజాస్వామ్య వ్యవస్థలైన న్యాయ, శాసన, బ్యూరోకాట్, మీడియా హక్కులపై దాడి చేస్తున్నాడని విమర్శించారు. తన తప్పులను ఎత్తిచూపితే దాడులకు పూనుకొని తన సైకోతనాన్ని చూపిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పుడు మరోసారి విధ్వంసాలకు పాల్పడటానికి సిద్ధమా అంటూ వేలు చూపుతున్న జగన్ ప్రజలను భయపెడుతున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికే 90శాతం హామీలు నెరవేర్చామని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం జగన్ హామీల అమలులో 85శాతం విఫలమయ్యారని విమర్శించారు. వైసీపీ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకరావడానికి జగన్ ఏ పద్ధతిలో వచ్చినా ప్రజల మద్ధతుతో ఎదుర్కొవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం బహిరంగ సభలో వైసీపీ గూండాలు ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడాన్ని ఖండించారు. ఇదంతా సీఎం కనుసన్నల్లోనే జరిగిందని, అడ్డుకోవాల్సిన పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరించడం సమంజసం కాదని విమర్శించారు. జర్నలిస్టుపై దాడి చేసిన కేసులో జగన్ పేరును ఎ–2గా చేర్చాలన్నారు. కో–ఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ అరాచక పాలనను అంతమొందించేందుకు, యువత చైతన్య పరిచేందుకు మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ అనే నినాదంతో విద్యావంతులను, యువకులను చైతన్యపరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగేంద్రకుమార్, జిల్లా నాయకులు పేరుపోగు రాజు, హనుమంతరావుచౌదరి, సత్రంరామక్రిష్ణుడు, జేమ్స్, భరత్, క్రిష్ణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడి పిరికిపంద చర్య..


తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న జర్నలిస్టులు

**చాగలమర్రి,మేజర్‌న్యూస్:** ఆంధ్రజ్యోతిఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై జరిగిన దాడి పిరికి పంద చర్య ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలుడు,చాగలమర్రి మండల జర్నలిస్టులు, అన్నారు. సోమవారం వారు చాగలమర్రి పురవీధుల గుండా బైక్ పై ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహసిల్దార్ వెంకటరమణమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన సిద్ధం సభ కార్యక్రమాన్ని కవరేజ్ చేయడానికివెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేయడం అమానుషం అన్నారు. పిడి గుద్దులు గుద్ది, చేతులతో కొట్టి, కాళ్లతో దారుణంగా తన్ని స్పృహ కోల్పోయేంతవరకు కొట్టడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్తంభమైన జర్నలిజంపై అవగాహన లేని కొందరు అవమానపరుస్తూ దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నతాధికారులకు తమ మెమొరండాన్ని సిఫారసు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చాగలమర్రి జర్నలిస్టులు ప్రజాశక్తి మహబూబ్ భాష, ఆంధ్రజ్యోతి భాస్కర్ రెడ్డి, విశాలాంధ్ర శివకుమార్, ఈనాడు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అనంతపురం రాప్తాడు లో వైసీపీ నాయకులు చేపట్టిన సిద్ధం సభలో పోటో తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోది దినపత్రిక పోటో గ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల కేంద్రమైన గోనెగండ్ల లోని ఏపీయూడబ్ల్యూజే సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్నా చేపట్టారు. వైసీపీకి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభ త్వంలో జర్నలిస్టుల పై దాడులు పెరుగుతున్నాయని దాడికి పాల్పడిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అక్బర్ బాషా, కట్టుబడి కలీల్ , దండుబాజా, షఫీబాషా, కరుణాకర్, ఈశ్వర్, హమ్మదుసిన్, రుద్ర, బాబునాయుడు గజేంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.


డిప్యూటి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

# జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే

– నంద్యాలలో ఎపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాస్తారోకో – ఎస్పీకి వినతి పత్రం



రాస్తారోకో దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యంపై దాడేనని ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ అన్నారు. జర్నలిస్టులపై దాడి చేస్తే ఆరు నెలల జైలు శిక్ష ఉందని హైకోర్టు చెప్పిందన్నారు. నంద్యాలలో సోమవారం సాయంత్రం ఎపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఒక హోటల్ నుంచి శ్రీనివాస సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస సెంటర్‌లో రాస్తారోకో చేశారు. అనంతరం ఎస్పీ రఘువీర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఫోటో జర్నలిస్టు శ్రీకృష్ణపై అధికార పార్టీ అల్లరి మూకల దాడికి నిరసనగా నంద్యాలలో జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. శ్యామ్‌సుందర్ లాల్ మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పాత్రికేయులపై దాడులు పెరిగిపోయాయన్నారు. కృష్ణపై దాడిని కమిటి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్‌తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, కార్యదర్శి ఉస్మాన్ బాష, సీనియర్ పాత్రికేయులు జనార్ధన్‌రెడ్డి, కనకరాజులు పాల్గొన్నారు. చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులపై దాడి అమానుషమన్నారు. ప్రభుత్వాలు ఏవైనా అధికారంలో ఉంటే పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నాయన్నారు. జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విలేఖరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోక పోగా దాడులను సమర్ధిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఒక మీడియా అధిపతి అయి కూడా దాడులు జరగడం ఏమిటని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో పాత్రికేయుల కష్టం ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ విషయాన్ని వైసీపీ నాయకులు మరిచిపోయారన్నారు. ఉస్మాన్ బాష మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులపై దాడులు జరుగుతున్నాయన్నారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే వివరణ ఇచ్చుకోవచ్చునన్నారు. కృష్ణకు ఒక కుటుంబం ఉందన్న విషయాన్ని వైసీపీ కార్యకర్తలు మరిచిపోయారన్నారు. దాడులు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతి వర్గంపైన దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు రక్షణ చట్టం తీసుకొని వస్తే దాడులు ఆగుతాయన్నారు. ముఖ్యమంత్రి చేతులు మడత పెట్టింది జర్నలిస్టులపై దాడులు చేయడానికా అని ప్రశ్నించారు. ప్రభుత్వ వ్యతిరేక పత్రికల ఉనికి ఉండకూడదన్న లక్ష్యం ప్రభుత్వానికి ఉన్నట్లు అభిప్రాయ పడ్డారు. ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మురళి మాట్లాడుతూ పత్రికలు వ్యతిరేక వార్తలు రాస్తే దాడులకు పాల్పడతారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి దాడిపై ఇంత వరకు ఖండించలేదన్నారు. చివరకు ఆపే ప్రయత్నం చేయలేదన్నారు. గతంలో అప్పటి ప్రభుత్వం వ్యతిరేక పత్రికల్లో పని చేసే వారిపై దాడులు జరిగితే ప్రభుత్వం స్పందించిందని గుర్తు చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాలంటీర్లకు సన్మానం..



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** సంక్షేమ వారధులైన వాలంటీర్ల సేవలను పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ కొనియాడారు.మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపిగిఓ కార్యాలయం ఆవరణలో మండల పరిధిలోని వాలంటీర్‌లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలను అందించడంతో పాటు వారి ఆదరణను పొందారన్నారు.కుల మతాలకు అతీతంగా రాజకీయ బేధం లేకుండగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి,జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి ,ఎంపిడిఓ రాబర్ట్ విలియమ్స్, పత్తికొండ మార్కెట్ యార్డు ఉపాధ్యాక్షులు మాధవరావు,మండల ఉపాధ్యాక్షురాలు సుశీల ,క్రిష్ణగిరి ఎంపిటీసీ సభ్యురాలు మహాలక్ష్మి,కో..ఆప్షన్ సభ్యులు నక్కశాలు,పంచాయతీ కార్యదర్శులు,ఇంకా పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ డిఎస్పీగా షేక్. షర్ఫుద్దీన్ బాధ్యతలు



డీఎస్పీకి బొకే అందిస్తున్న సిఐ రమేష్ బాబు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా షేక్ సర్ఫుద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రమంతట డిఎస్పిలను బదిలీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ డి.ఎస్.పిగా పనిచేస్తున్న వెంకట్రామయ్యను నర్సీపట్నం డిఎస్పీగా, పలనాడు ఎస్సీ ఎస్టీ సెల్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న షేక్ షర్ఫుద్దీన్ ను ఆళ్లగడ్డ ఎస్డిపిఓగా నియమిస్తూ పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డిఎస్పి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్లో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తామని, అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదన్నారు. రాబోవు ఎన్నికలను పురస్కరించుకొని ఆళ్లగడ్డ సబ్ డివిజన్లో ఎన్నికల నియమావళి మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై వివాదస్పద వ్యక్తులపై గట్టి నిఘా వేసి ఉంచడం జరుగుతుందన్నారు.

## రాబోయేది టిడిపి ప్రభుత్వమే..టిడిపి అధ్యక్షుడు టి. బలరాం గౌడ్



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** రాబోయేదీ టిడిపి ప్రభుత్వమేనని కాబోయే సీఎం నారా చంద్రబాబు నాయుడు అని వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షుడు టి. బలరాం గౌడ్అన్నారు.సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం లోని 4,5,వ వార్డులలో పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జి కెఈ .శ్యాంబాబు ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల అధ్యక్షులు టి.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణంలో రెండవసారి బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ అనే ప్రోగ్రాం నిర్వహించారు.రాబోయే 2024లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కె.యి శ్యాంబాబుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొమ్మన రమకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఐజయ్య, వీరభద్రుడు,ఎర్ర బజారు, మెకానిక్ నారాయణ, గోపాల్ గౌడ్,మోష,రాజ రమేష్, సూరిబాబు, ముల్లబషీర్, ఐటిడిపి సూరి, మధుబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..

**డోన్ టిడిపి అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి..**



**డోన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి పాలన ఎవరిదో విధ్వంస పాలన ఎవరిదో చర్చించేందుకు వైసిపి నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని డోన్ టిడిపి ఇన్చార్జి ధర్మారం సుబ్బారెడ్డి సవాల్ విసిరారు. సోమవారం మండలపరిధిలోని కొచ్చేరువు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు వెంకటనాయుని పల్లె శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షత న బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించగా డోన్ టీడీపీ అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి నిజంగా అభివృద్ధి చేసి ఉంటే 77 మంది ఎమ్మెల్యేలను,మంత్రులను వేరొక నియోజకవర్గానికి బదిలీ చేయాల్సిన అవసరం ఏముందని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం చెప్తున్నా సంక్షేమమంతా పచ్చి బూటకమని, ప్రజలకు పది రూపాయలు వంద రూపాయలు లాక్కోవడం సంక్షేమంగా చెప్పుకోవడం సిగ్గుచేటు ఉన్నారు. వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను, టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు రైతులకు వివరిస్తూ తెదేపా శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. టిడిపి నాయకులు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, అబ్బిరెడ్డిపల్లె గోవిందు,ఎల్ఐసి శ్రీరాములు, ఉంగరానిగుండ్ల రాముడు, కొచెరువు నాగన్న, రామాంజ నేయులు, మధు రెడ్డి, మహేశ్వర రెడ్డి ,చిన్న రామచంద్రుడు, పెద్ద రామచంద్రుడు, శ్రీనివాసులు, వెంకటేష్, కనపకుంట మధుసూదన్ రెడ్డి, ఐ టిడిపి పీరా ,తెలుగు యువత నాయకులు చనుగొండ్ల కాశి, బబ్లు యాదవ్, గుండాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సీమకు ఏం చేశారని సిద్ధం అంటున్నావు జగన్ రెడ్డి

- టీడీపీ పార్టీ అంటే అభివృద్ధి పాలన.. వైసీపీ పార్టీది విధ్వంస పాలన
- జర్నలిస్టులపైన దాడులకు తెగపడటం రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనం
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్ల కాలంలో రాయలసీమ ప్రాంతానికి ఏమి చేశారని జగన్‌రెడ్డి సిద్ధం సిద్ధమని అంటున్నారు అని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు విమర్శించారు. సోమవారం ఆయన ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఆదివారం రాప్తాడు సీఎం సభలో ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణపై వైసిపి కార్యకర్తల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించిన ప్రజాస్వామ్యవాదుల పైన, జర్నలిస్టులపైనవైసీపీ మూకలు దాడులకు తెగపడటం రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. టీడీపీ పార్టీ అంటే అభివృద్ధి అని, టీడీపీ, వైసీపీ పార్టీలలో ఎవరిది అభివృద్ధి పాలననో? ఎవరిది విధ్వంస పాలననో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అధికార దుర్వినియోగంతో సిద్ధంఅంటూసభలు నిర్వహిస్తూ వందల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వైసీపీ పార్టీ ఖర్చు చేస్తుందని మండిపడ్డారు. రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు స్కూలు బస్సులు, ఆర్టీసీ బస్సులలో బలవంతంగా జనాన్ని తరలించి రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లోని ప్రజలను, ప్రయాణికులను ఎన్నోరకాలుగా ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో సభలను నిర్వహిస్తూ సిద్ధం సిద్ధం అంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి అశుద్ధ ప్రసంగాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోఅభివృద్ధి ఎక్కడా జరగలేదన్నారు. ప్రజలకు రూ.10 ఇచ్చి అదే ప్రజల నుంచి రూ.100 లాక్కొన్న జగన్మోహన్ రెడ్డి సంక్షేమ గురించి పదే పదే మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఓటమి భయంతోనే సీఎం జగన్ దాదాపు 77 మంది అభ్యర్థుల ను మార్చేయడం వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతుందన్నారు. టీడీపీ పాలనలో ప్రవేశపెట్టిన దాదాపు 120 సంక్షేమ పథకాలను వైసీపీ పాలనలోఅన్యాయంగా రద్దు చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి జగన్మోహన్ రెడ్డి వారిని నిండా ముంచేశారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. చంద్రబాబు పేరు చెబితే..కియాపరిశ్రమ, పోలవరం ప్రాజెక్టు, దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, రాజధాని అమరావతి, రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు, యువతకు దాదాపు 10 లక్షల ఉద్యోగాలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే.. అధిక ధరలు, ప్రజలపై పన్నులు మీద పన్నుల భారం, ఆర్టీసీ ఛార్జీల పెంపు, రాష్ట్రంపై అప్పులు, దాడులు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రాన్ని అన్నిరకాల నాశనం చేసిన వైసీపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు.

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం – మాజీ ఎమ్మెల్యే బీసీ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి అన్నారు. సోమవారంనాడు స్థానిక టీడీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ రెడ్డి గడిచిన 58 నెలల్లో నిరంకుశ పాలన చేసి సిద్ధం అంటూ సభలు పెడుతున్నాడని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి ప్రజలు కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరి అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంసం పాలనో ప్రజలకు బాగా తెలుసని బూటక ప్రసంగాలు మాని బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. జగన్ సిద్ధమని సభలు పెట్టి అపద్ధపు మాటలు మాట్లాడుతూ అన్నారు. 10రూపాయలు ఇచ్చి 100రూపాయలు దోచేస్తున్న జగన్ సంక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 58వేలలో ఏ ఊరికి వెళ్లినా విధ్వంసమే కనిపిస్తుంది కానీ అభివృద్ధి కనిపించడం లేదన్నారు. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్ పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడుంది అన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సులను లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించడం నిజం కాదా అన్నారు. జగన్ రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఎందుకు దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్‌ప్లాన్ నిధులు ఇన్నోవాకార్లు, నిరుద్యోగ భృతి, రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపుకుంకుమ, చంద్రన్న భీమా, అమరావతిలో 16లక్షల కోట్ల పెట్టుబడులు 10లక్షల ఉద్యోగాలు గుర్తొస్తాయన్నారు. అదే జగన్ పేరు చెబితే బాబాయ్‌పై గొడ్డలివేటు, కోడికత్తి సీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోక్రో, ల్యాండ్ క్యాండ్, వైన్ – మైన్ మాఫీయా గుర్తొస్తాయన్నారు. రాబోయే రోజుల్లో జగన్‌కు ప్రజలే బుద్ధిచెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, ఖాసీం, అల్తాఫ్ హుసేన్, సయ్యద్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం బరక సంజీవరాయస్వామి రథోత్సవం



భైరెడ్డి సిధార్థరెడ్డి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

**మిడ్తూరు, మేజర్ న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని రోల్లపాడు గ్రామంలో రెండు కిలోమీటర్ల దూరంలో శ్రీ భరక సంజీవరాయ స్వామి 13వ వార్షికోత్సవ రథోత్సవం సోమవారం సాయంకాలం రమణీయంగా జరిగింది. ఉదయం శ్రీ వినాయక సీతారామ లక్ష్మణ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాప్ ఛైర్మన్ భైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నందికోట్కూర్ నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్, జడ్పిటీసీ యుగంధర్‌రెడ్డిలు ఆలయ అభివృద్ధి కమిటీతో కలిసి సంజీవరాయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం నుండి భక్తులు మేళతాళాలతో వచ్చి స్వామి వారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రథోత్సవాన్ని లాగుతున్న అశేష భక్తజనం

అనంతరం సాయంకాలం రథోత్సవానికి భక్తులు పూలమాలలతో అలంకరించారు. అనంతరం రథంలో సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహాలను అశేష భక్తజనం మధ్య గుడి నుండి రథాన్ని ఊరేగించారు. మండలంలోని చుట్ట ప్రక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిడ్తూరు ఎస్సై జగన్‌మోహన్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైభవంగా నరసింహస్వామి గ్రామోత్సవం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక లక్ష్మీచెన్న కేశవస్వామి. అలయ ఆవరణం నుంచి సోమవారం సాయంత్రం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. నరసింహస్వామి మాలాధారలు దాదాపు 50మంది ప్రత్యేక పూజలు జరిపి గ్రామంలోని పురవీధుల గుండా మేళతాళాల నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు వేశారు. ఆలయ అధ్యక్షులు కొండయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుత్తి నరసింహులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా శ్రీవారి కళ్యాణోత్సవం



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 21న ప్రారంభమైన గడపగడపకు గోవు, గోవిందుదు, గోత పేరుతో ఉభయ తెలుగురాష్ట్రాల్లో నిర్వహిస్తున్న జన జాగరణ కార్యక్రమం సోమవారం ఓర్వకల్లు మండలం శకునాల గ్రామానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నగర సంకీర్తన, శ్రీదేవిభూదేవి సమతే శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. ఈ సంకల్పానికి తోడుగా వందలాది మంది అడుగులో అడుగు వేస్తూ భక్తి ఉద్యమానికి తోడుగా నిలిచారు. ఈ పాదయాత్ర సంకల్పం, లక్ష్యం గురంచి శ్రీమాన్‌గట్టు అరుంధతతి రంగాచార్య స్వామి వివరిస్తూ సనాతన భారతీయ వైదిక ధర్మంలో గోవు, గోవిందుడు, గీతకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని వివరించారు. లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులందరికీ భగవద్గీత గ్రంథాలను ఉచితంగా పంచారు.

# పత్రికా స్వేచ్ఛ కాపాడేలా చట్టం తీసుకురావాలి

## – బీజేపీ అధికార ప్రతినిధి పి.టి.సాయిప్రదీప్



మాట్లాడుతున్న పీటీ.సాయిప్రదీప్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పత్రికా స్వేచ్ఛ కాపాడేలా చట్టం తీసుకరావాలని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పి.టి.సాయిప్రదీప్ అన్నారు. సోమవారం నగరంలోని బుధవారపేట బీజేపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ మూకలు దాడి చేయడం అమానుషమన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న పత్రికా మీడియ రంగం ఎక్కడైనా వెళ్లి విధి నిర్వహణ చేసే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్యంతో భౌతిక దాడులు సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

# రాజగోపురం నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి దేవాలయం రాజగోపురం నిర్మాణానికి సోమవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలన్నారు. రాజగోపురం నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, సర్పంచ్ నాగేశ్వరమ్మ, సింగిల్‌విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, హుసేనాపురం సింగిల్‌విండో చైర్మన్ నాగతిరుపాలు, మాజీ సర్పంచ్ పెద్దయ్య, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజయ మిల్క్‌డైరీ కళ్యాణమస్థు కింద

# రూ.5 వేలు ఆర్థిక సహాయం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని గొర్లగుట్ట గ్రామంలో విజయ మిల్క్ డైరీ చైర్మెన్ ఎస్ వి.జగన్మోహన్ రెడ్డి సహకారంతో కళ్యాణమస్థు క్రింద రూ.5 వేలు ఆర్టికసహయం అందచేసినట్లు గ్రామ సొసైటీ అధ్యక్షుడు కె.నాగ బ్రహ్మయ్య అచారి సోమవారం తెలిపారు. విజయ మిల్క్ డైరీలో పాలు పోసే ప్రతి మహిళ పాడి రైతుల కుమార్తెల వివాహానికి కళ్యాణ మస్థు క్రింద రూ.5 వేలు అందచేస్తున్నామని అందులో భాగంగా గ్రామానికి చెందిన మునగాల బాల గుర్రెడ్డి ,లక్ష్మీ కాంతమ్మ దంపతుల కుమార్తె వినీల కు వివాహం కావడంతో నగదును అందచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు హేమలత పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో మహిళలే మహారాణులు

★ మహిళా సంక్షేమానికే పెద్దపీట

★ ఆసరా.. చేయూత .. సున్నావడ్డీ పథకాలతో ఆర్థిక స్వాలంబన

★ వాలంటీయర్ల వ్యవస్థతో పారదర్శకంగా పథకాలు చేరిక

★ ఎమ్మెల్యే ఎర్రకోట, వైకాపా ఇంఛార్జీ బుట్టా రేణుక




**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జగనన్న పాలన ఏర్పడ్డాక మహిళలు అంద రూ మహారాణులు అయ్యారు.. ప్రతి ఇంటి ఎక్కడా లంచాలు లేని సంక్షేమం.. మహిళల ఖాతాల్లోకే జమ.. ఆసరా.. చేయుత, సున్నావడ్డీలు అందించి మహిళల సంక్షేమానికి పెద్దపీఠ వేసిన ఘనత దక్కించుకున్నారని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైకాపా ఎమ్మిగనూరు ఇంచార్జ్ బుట్టా రేణుకలు పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేవ భవనంలో ఎమ్మిగనూరు మండలం పొదుపు మహిళలకు ఆసరా పథకం చెక్కలను అందించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన ముందు మరో 60 రోజుల్లో కురుక్షేత్ర యుద్దం జరుగుతుంది.. ( అంటే ఎన్నికలు)కావున మనందరం సంక్షేమం అందించిన మన జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుదలతోనే కుటుబం కూడా అన్ని రంగాల్లో ముందుకు పోతుంది అన్నది మన సిఎం జగనన్న సంకల్పం అన్నారు క్కడా కూడా గత తెలుగుదేశం పాలన లాగా లంచాలకు తావివ్వకుండా నేరుగా మహిళల ఖాతాల్లోకి సంక్షేమం చేరుతుందన్నారు. ఇలాంటి పాలన మనకు చాల అవసరం కావున రానున్న ఎన్నికల్లో మహిళా నాయకురాలిగా ఎమ్మిగనూరు నుండి బుట్టారేణుకను గెలిపించి తీరాలని ఎమ్మెల్యే ఎర్రకోట, వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మిగనూరు మండల వైకాపా కన్వీనర్ బిఆర్ బసిరెడ్డిలు మహిళలకు పిలుపునిచ్చారు. రైతులకు ఎంతో మేలు చేకూర్చిన ఏకైక నాయకుడు జగనన్న కావున సంపూర్న వర్షాలతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. నాలుగవ విడుత కింద ఆసర నిధులు 4.17 కోట్ల చెక్కను మహిళా సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంతప్ప, ఎంపిపి కేశన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్, బీమిరెడ్డి, డిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ఆసరా కొండంత భరోసా

## అవినీతిరహిత వారధులుగా వాలంటీర్లు

## – శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి




పొదుపు సంఘాలకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అక్క చెల్లమ్మల కుటుంబాలలో ఆనందం నింపడమే వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పార్నపల్లె గ్రామంలో టి.టి.డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్ ఆసరా నాల్గవ విడత, వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శిల్పాకు మండల వాలంటీర్లు ఘణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మొదటగా వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ వాలంటీరు వ్యవస్థ దేశానికి ఆదర్శమని కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రాణాలకు తెగించి పనిచేశారని అలాంటి వాలంటీర్లకు సెల్యూట్ చేస్తున్నాను అని అన్నారు. గ్రామస్థాయిలో కులం, మతం, పార్టీ భేధాలు లేకుండా అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు గడప గడపకు అందిస్తున్నారని ప్రతినెల 1వ తేదిన అవ్వ, తాతలకు ఫించన్లు అందజేసి నిస్వార్థసేవ చేస్తున్నారన్నారు. అలాగే వాలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం వాలంటీర్లను సేవరత్న, సేవావజ్ర పురస్కారాలతో సత్కరిస్తుందన్నారు. అనంతరం మండలంలోని పొదుపు సంఘాల మహిళలతో వై.యస్.ఆర్. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేరుస్తూ నాల్గవ విడత ఆసరా కార్యక్రమం ద్వారా మండలంలోని 308 సంఘాలకు సంబంధించి 1310 సభ్యులకు నాలుగు కోట్ల తొంభై రెండు లక్షల అరవై వేల ఎనిమిది వందల నాలుగు రూపాయల చెక్కును అందజేశారు. మహిళల అభివృద్ధికి జగనన్న కట్టుబడి ఉన్నారని మ్యానిఫెస్టులో ఇచ్చిన 99 శాతం అమలుపరచారని మరలా జగన్‌నే ముఖ్యమంత్రిగా చేసుకొని సంక్షేమఫలాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో ప్రతిపక్ష నాయకులు స్వార్థపూరితంగా స్వప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎం.పి.పి. దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, తహసిల్దార్ సుమతి, ఎం.పి.డి.వో విజయరావు, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, బొరెడ్డి భాస్కరరెడ్డి, జె.సియస్. కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, రాష్ట్ర యస్.టి. సెల్ జాయింట్ సెక్రటరి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రంసింహా నాయక్, దేసురామిరెడ్డి, కంపమల్ల మల్లేటి, భురం శివలింగం, ఎ.పి.యం. రాజశేఖర్, సి.సి.లు షకూర్ సుబ్బయ్యలు మహిళలు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత వసతి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కర్నూలులో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ఎన్‌ఓపీఏ భవనంలో ఉచిత వసతి ఏర్పాటు చేసినట్లు నొపా అధ్యక్షుడు డాక్టర్ నవీన్‌కుమార్ సోమవారం తెలిపారు.

9885771456 నెంబరును సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# అంకితభావంతో పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేయాలి

– ఎపియుడబ్ల్యుజె జిల్లా నాయకులు

– నియోజకవర్గ ఎపియుడబ్ల్యుజె నూతన కమిటి ఎన్నిక

– పాత్రికేయులపై దాడులు అమానుషం




ఎపియుడబ్ల్యుజె నూతన కమిటి సభ్యులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పాత్రికేయుల సమస్యలపై పోరాటం చేస్తు, వారి సంక్షేమమే ధ్యేయంగా అందరికి సహకారంతో అంకితభావంతో పనిచేస్తు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్‌లాల్, జిల్లా అధ్యక్షులు మధుబాబు, జిల్లా కార్యదర్శి ఉస్మాన్ బాషలు అన్నారు. సోమవారం పట్టణంలోని కొండా గార్డెన్‌లో ఎపియుడబ్ల్యుజె నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తికే వన్నెతెచ్చే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారధులుగా ఉంటూ ముందుకు సాగాలని అన్నారు. పాత్రికేయులంతా సమాజం కోసం కష్టపడుతారే కాని తమ గురించి తమ కుటుంబం గురించి ఆలోచించక నిస్వార్థంతో సేవలందిస్తున్నారని అన్నారు. అలాంటి వారి సంక్షేమాభివృద్ధి, సమస్య పరిష్కారం కోసం పుట్టిందే ఎపియుడబ్ల్యుజె అని అన్నారు. అనంతరం నియోజకవర్గం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు శశిధర్, గౌరవ సలహాదారులుగా నాగేశ్వరావు, అధ్యక్షులుగా కృష్ణ, కార్యదర్శిగా సైఫుద్దీన్, ఉపాధ్యక్షులుగా సుల్తాన్, మల్లయ్య, మౌలాహుశేన్, పెద్దబాబు, ప్రచార కార్యదర్శిగా వాహిద్, సహాయ కార్యదర్శులుగా శివ, వినోద్, నరేష్‌రెడ్డి, ఆనంద్, బాలమద్దిలేటి, కోశాధికారులుగా జలంధర్,విజయ్‌కుమార్, కమిటి సభ్యులుగా శ్రీనివాసులు, బాలరాజు, షపిలను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటి సభ్యులను జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని గౌడు సెంటర్‌లో జిల్లా నాయకులతో కలిసి పాత్రికేయుడి దాడిని ఖండిస్తు నిరసన తెలిజేసి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె నాయకులు పాల్గొన్నారు.

సూర్య



# ఏపీ శాప్‌నెట్ ఛైర్మెన్‌గా మాచాని వెంకటేష్

## - హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్:** సొసైటీ ఫర్ ఆంధ్రప్రదేశ్ నెట్ వర్క్ ఛైర్మెన్ (శాప్‌నెట్)గా మాచాని వెంకటేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్త్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి సూచన మేరకు బీసీ కోటలో ఎమ్మిగనూరు వైసీపీ టికెట్ ను ముందుగా మాచాని వెంకటేష్ కు కేటాయించిన విషయం విదితమే. అయితే ఆ తరువాత పార్టీ నిర్వహించి సర్వేల్లో ఆయనకు ప్రతికూలంగా రావడంతో అభ్యర్థి మార్పు అనివార్యం అయింది. దీంతో మాచాని వెంకటేష్ ను తప్పించి ఎమ్మెల్యే అంగీకారంతో మాజీ ఎంపీ బుట్టా రేణుకాకు వైసీపీ సమన్వయకర్తగా అధిష్టానం భాధ్యతలు అప్పగించిన విషయం విదితమే. అయితే మాచాని వెంకటేష్ ను తప్పించే క్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్ పదవిని ఇస్తానని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మాచాని వెంకటేష్ కు సొసైటీ ఫర్ ఆంధ్రప్రదేశ్ నెట్ వర్క్ ఛైర్మెన్ పదవి వరించింది. ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. గతంలో ప్రకాశం జిల్లా అద్దంకి చెందిన బాచిన కృష్ణ చైతన్య శాప్‌నెట్ చైర్మెన్ గా ఉన్నారు.



**శాప్‌నెట్ అంటే ఏమిటి:** శాప్‌నెట్ అనేది ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ. పాఠశాలలు, కళాశాలల్లో సాంకేతిక, వైద్య విద్య... హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ (మానవ వనరుల అభివృద్ధి), ఇంటరాక్టివ్ టెక్నాలజీ, ఐకేసీ వంటి వినూత్న కార్యక్రమాలు ఈ శాప్‌నెట్ పరిధి లోకి వస్తాయి. శాప్‌నెట్ పరిధిలోని 'మన టీవీ' 'ఏపీ ప్రైమ్ టీవీ' ద్వారా పై వాటిని ప్రసారం చేస్తూ విద్యార్థులకు అవగాహన కలిగిస్తారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సంవత్సరానికి 140 గంటల ఉచిత ప్రోగ్రామ్‌లను అందిస్తోంది ఈ సంస్థ. ఐక్లాడ్ టెక్నాలజీస్ కార్పొరేషన్ (యుఎస్ఏ), ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇండియా)సంస్థలు 'మన టీవీ' వీక్షకులతో వారి అనుభవాలు, అభిప్రాయాలను పంచుకుంటుంది. భారతదేశంకు సంబందించిన పరిశ్రమ నిపుణులు, విదేశాలకు చెందిన వివిధ స్ట్రీమ్‌ల నుండి రిసోర్స్ పర్సన్‌లు ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారు. మన టీవీ లైవ్ రికార్డింగ్ ప్రోగ్రామ్‌ల సెషన్ ప్రెజెంటేషన్‌లు, ఇంటర్వ్యూలు, చర్చల రూపంలో ఉంటాయి. విదేశాలలో చదువుకోవడానికి అవసరమైన ప్రణాళికలు, ఎంఎస్ తర్వాత ఉచిత కౌన్సెలింగ్ సేవలు, వీసా గైడెన్స్, ఉద్యోగ నియామకాలు, ఇంటర్నేషనల్ క్యాంపస్ పై కూడా ఇందులో అవగాహన కల్పిస్తారు. ఐటీ శాఖ పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమాలకు అవసరమైన బడ్జెట్ రాష్ట్ర విద్యా శాఖ కేటాయిస్తుంది.

**ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయను:** ప్రజల జీవనశైలిని మెరుగుపరచడానికి శాప్‌నెట్ అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందని మాచాని వెంకటేష్ చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలుబెట్టుకున్నారని, ఆయన నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనున్నారు. శాపనెట్ ను అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రికి, సహకరించిన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రానికి రూ.1.50 లక్షలు విరాళం



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి వారికి సోమవారం వెల్దుర్తి పట్టణానికి చెందిన కీర్తిశేషులు చాటకొండ ఎల్లశివ రామమద్దయ్య జ్ఞాపకార్థం భార్య జయలక్ష్మి దేవస్థాన అభివృద్ధి నిమిత్తం రూ. లక్ష రూపాయలు నగదును విరాళంగా అందజేశారు. కర్నూలు పట్టణం బాలాజీ నగర్ యు టి ఐ అపార్ట్మెంట్ కు చెందిన ఏం. తిమ్మారెడ్డి కుమారుడు ఎం. పురుషోత్తం రెడ్డి శ్రీ స్వామివారి మహాప్రాకారానికి రూ 50 వేల రూపాయలు విరాళంగా అందచేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు, చైర్మన్ బి. సీతారామ చంద్రుడు తెలిపారు. దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసినట్లు వారు తెలిపారు.

# వెండి నంది విగ్రహం ప్రతిష్టాపన



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కోడుమూరు పట్టణంలోని శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం 9 కేజీల వెండి నంది విగ్రహాన్ని ప్రతిష్ట ప్రతిష్ట చేశారు. శ్రీ నీలకంటేశ్వర దైవాదాయ కుర్ని భక్త బృందం ఆధ్వర్యంలో 9 కేజీల వెండి విగ్రహాన్ని శ్రీ నీలకంఠేశ్వర దేవాలయంలో ప్రతిష్ట చేయడా నికి స్నేహ వినాయక కళ్యాణ మండపం నుండి ఊరేగింపుగా వచ్చి శ్రీ రాముల దేవాలయం మీదుగా నందీశ్వర విగ్రహాన్ని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయానికి తీసుకొచ్చారు. మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ నందీశ్వర విగ్ర హాన్ని ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో చింతమాను బజారప్ప, కాశన్న, బండల పాండు, నాగేల్ల వీరభద్రప్ప పాల్గొన్నారు.

# ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు

## మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితా రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కల్లూరు మండల పరిధిలోని దూపాడు గ్రామం వద్ద ఉన్న కేబీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, జవ్వాజి గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికే పెనుముప్పు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని ఇది ప్రజాస్వామ్యానికి పెనుముప్పు లాంటిదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. కోడుమూరు ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం కోట్ల సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. జర్నలిస్టుల నిరసనకు సిపిఐ మండల కార్యదర్శి బి.రాజు, టిడిపి నాయకులు బివి గోపాల్ నాయుడు, రవీంద్ర గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు నాగేంద్ర, తాలూకా ప్రధాన కార్యదర్శి రాజేష్ ,జర్నలిస్టులు శేషఫణి యాదవ్, లింగం బాలకృష్ణయ్య, ఉరుకుంద, మద్దూరు శ్రీనివాసులు, సతీష్,నాగరాజు, నారాయణ, టీవీ9 నాగరాజు, మారెప్ప, షఫీ, ఉమామహేశ్వరయ్య, సోమేష్, రమేష్, కిరణ్, హీరవలి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**ఆలూరు, మేజర్‌న్యూస్.:** రాయలసీమ ప్రాంతానికి వైసీపీ ప్రభుత్వం ఏమి చేశారని సిద్ధం అంటున్నారని నిన్న రాప్తాడు సభలో ఖాళీ కుర్చీలను ఫొటో తీస్తున్నాడనే కోపంతో ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణ పై వైసిపి నేతలు దాడి చేయడం రాక్షస పాలనకు నిదర్శనమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓడించడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసన్నారు. ఎవరి పాలన స్వర్ణయుగమో,ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దామని జగన్ సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెపుతున్నాడన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క దాన్స్ జగన్ కు రాజకీయంగా చివరి ఛాన్స్ అన్నారు. ఓటమి భయంతో జగన్ రెడ్డి బదిలీలు అంటూ 77 మంది ఎమ్మెల్యేలను జగన్ మడతపెట్టాడన్నారు. రూ. 10 ఇచ్చి రూ. 100 దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారన్నారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధమని, టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పధకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. మరలా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణం

**బేతంచర్ల, మేజర్‌న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం బహిరంగసభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసీపీ గుండాలు దాడి చేసిన ఘటనపై సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ లో ఏపీడబ్ల్యూజే నాయకుడు వెంకట రాముడు ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య, సిపిఐ,సిపిఎం మండల కార్యదర్శి భార్గవ్, ఈశ్వరయ్య,రైతు సంఘము నాయకులు వి. సుబ్బా రాయుడులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం నిరంతరం విలేకరులపై దాడులు చేయడం దారుణమని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిష్పక్షపాతంగా పని చేసే జర్నలిస్టుల పై దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి తీరని మచ్చని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకటేశ్వర గౌడ్,వేణు గోపాల్,బండ రాముడు, నాగ మధు,లక్ష్మయ్య, కత్తి, సుబ్బరాయుడు,పోల నాగరాజు ఎం.హుస్సేనయ్య, దస్తగిరి, టిడిపి నాయకులు రవీంద్ర నాయక్, జాకిర్ల బేగ్, కౌన్సిలర్ అంజి, నాయకులు టైలర్ రాముడు, మాధవ్, టిడిపి, సిపిఐ, సిపిఎం, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహిస్తున్న జర్నలిస్టులు

# పరీక్షలపై విద్యాశాఖాధికారులతో కలెక్టర్ సమీక్ష

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మారి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షల పై కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్‌లో విద్యాశాఖ, వివిధ అధికారులతో కలెక్టర్ శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 52 పరీక్షా కేంద్రాల్లో 28,402మంది విద్యార్థులు, 10వ తరగతికి సంబంధించి 134పరీక్షా కేంద్రాల్లో 30,242మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కొలిమిగుండ్ల, సంజామల, గడివేముల, రుద్రవరం, శిరివెళ్ళ, నందికొట్కూరు తదితర సమస్యాత్మక పరీక్ష కేంద్రాల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 144సెక్షన్ ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకు రెవెన్యూ అధికారులను నియమించేలా చర్యలు తీసుకోవాలని డీఆర్వోను సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర మందులతో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ, విద్యుత్ శాఖతో పాటు పలు శాఖలకు తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈసమావేశంలో డీఆర్వో పద్మజ, డీఈఓ సుధాకర్‌రెడ్డి, జిల్లా పరీక్షల కేంద్రం కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, ఏఎస్పి ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



విద్యాశాఖాధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

సూర్య
మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలి

- నిబంధన పేరుతో జర్నలిస్టులకు ఇంటి స్థలానికి దూరం చేయొద్దు..
- జగనన్న కాలనీల్లో ఇంటి స్థలం తీసుకున్న వాళ్లు రద్దు చేసుకుంటే వారిని అర్హులుగా గుర్తించాలి..
- గత కొన్ని ఏళ్లుగా అక్రిడేషన్ కలిగి ఈ ఏడాది అక్రిడేషన్ లేనివారికి అవకాశం కల్పించాలి
- కలెక్టర్కు విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు
- ప్రభుత్వ స్థలం పొందిన వారికి మినహా అందరికీ అవకాశం కల్పిస్తాం
- జగనన్న ఇంటి పట్టాలు వద్దనుకున్న వారి పేర్లు కూడా పరిశీలిస్తాం
- డిఆర్ఓ లేదా జేసికి పట్టా రద్దు చేసుకుంటున్నట్టు దరఖాస్తు చేసుకోండి ఏపీయూడబ్ల్యూజే నేతలకు తెలిపిన కలెక్టర్ సృజన



కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న ఏపియూడబ్ల్యూజే నాయకులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని ఐజేయు జాతీయ సమితి సభ్యులు జి కొండప్ప, కేనాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్వీ సుబ్బ య్య, జిల్లా అధ్యక్షులు ఈఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి జే శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సుంకన్న, ఆంధ్ర జ్యోతి డెస్క్ ఇన్చార్జీ నవీన్,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజి, సీనియర్ నాయకులు సురేష్, సుంకన్న, హుస్సేన్, ఖలీల్, మస్తాన్, శ్రీరామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి శివ, అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి,మధు, సభ్యులు మల్లికార్జున, నాగేంద్ర ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో సుమారు 500 మందికి పైగా అక్రిడేషన్ జర్నలిస్టులు ఉన్నారన్నారు. ఇందులో 480 మందికి పైగా ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేశారన్నారు. అయితే ఇందులో వివిధ కారణాలతో 92 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ పట్టాలు పొందిన వారు మినహా మిగతా వారందరినీ అర్హులుగా గుర్తిస్తామని చెప్పడం నిజంగా అభినందనీయమన్నారు. జగనన్న కాలనీలో సెంటు పట్టా పొందిన వారిని కూడా అర్హులుగా గుర్తించాలని యూనియన్ నాయకులు కలెక్టెడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయితే దీనిపై స్పందించిన కలెక్టర్ సృజన జగనన్న కాలనీలో పట్టా పొందిన జర్నలిస్టులు రద్దు చేసుకుంటున్నట్టు జేసీకి గానీ, డిఆర్ఓ కు గాని లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేయాలని సూచించారు. అక్కడ రద్దు చేసుకుంటే ఇక్కడ పట్టా ఇవ్వడానికి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి కూడా అవకాశం వచ్చిందని అందరూ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కృతనిశ్చయంతో ఉందన్నారు. అందరు అభిప్రాయం మేరకు మంచి స్థలం చూసి త్వరలోనే ఇళ్ల పట్టాలి ఎందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టర్ హామీపై జూనియర్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మనోహర్, తుంబల్, జయరాం, రామయ్య, రఫీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు జీతాల పెంపుపై కలెక్టర్ సీరియస్

- సూర్య ఎఫెక్ట్
- విచారణకు ఆదేశాలు
- నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశాలు
- నంద్యాల మున్సిపాలిటిలో గప్చిప్

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** నంద్యాల మున్సిపాలిటిలో అడ్డగోలుగా జీతాల పెంపుపై కలెక్టర్ శ్రీనివాస్ విచారణకు ఆదేశించారు. నంద్యాల మజాకా అన్న శీర్షికన నంద్యాల మున్సిపాలిటిలో కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాల పెంపు సూర్య దినపత్రికలో వార్తా కథనంతో వెలుగులోకి తెచ్చింది. జీతాల పెంపుపై నివేదికసమర్పించాలని కమిషనర్ను కోరారు. ఆ దస్త్రంకు సంబంధించి నివేదిక తయారు చేయాలని కమిషనర్ నిరంజన్రెడ్డి ఇన్చార్జి అసిస్టెంట్ కమిషనర్, ఎంహెచ్ఓ అంకిరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. సూర్య వార్తాకథనంతో జీతాల పెంపును వెలుగులోకి తేవడంతో నంద్యాల మున్సిపాలిటిలో నిశ్శబ్ద వాతావరణం కనిపిస్తుంది. కార్యాలయం నుంచి సమాచారం ఎలా బయటకు వెళ్లిందన్న దానిపై ఒకరిపై ఒకరు నిఘాలను పెట్టారు. జీతాల పెంపు అంశానికి సంబంధించిన దస్త్రాన్ని బయటకు




సూర్య వార్తా కథనం

తీశారు. ఆ దస్త్రంలో సెక్షన్ హెడ్ల సంతకాలు మాత్రమే ఉన్నట్లు బయట పడింది. జీతాల పెంపులో కీలక విభాగమైన ఇంజనీరింగ్ సెక్షన్లో మున్సిపల్ ఇంజనీర్ మొదలుకొని డిప్యూటి ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు ఎవరూ సంతకాలు పెట్టనట్లు గుర్తించారు. సెక్షన్ హెడ్ల తర్వాత నేరుగా కమిషనర్ సంతకంతోనే అప్కాప్కు వెళ్లినట్లు బయట పడింది. విచారణలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కంప్యూటర్ ఆపరేటర్ల జీతాల పెంపు దస్త్రాన్ని రూపొందించాలని ఆదేశించింది ఎవరూ అన్న దానిపై చర్చ సాగుతుంది. కాంట్రాక్ట్ పద్ధతిన పని చేసే కంప్యూటర్ ఆపరేటర్లు సెక్షన్ హెడ్ల నుంచి నోట్ ఫైళ్ళను తీసుకొని రావాలని ఆదేశించింది ఎవరూ తదితర అంశాలు ఇప్పుడు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. నివేదికలో జీతాల పెంపు మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవన్న సంకేతాలు వస్తున్నాయి. మరి జీతాల పెంపు కథకు ఎలాంటి ముగింపు ఉంటుందో వేచి చూడాలి. ఇది ఇలా ఉంటే సెంటర్ ఆఫ్ ఇండియాస్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) కలెక్టర్కు స్పందనలో వినతి పత్రం అందజేసింది. జీతాల పెంపులో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని వినతి పత్రంలో కోరారు. అర్హత లేకుండా సీనియార్టి లేకున్నా మంత్రుల కమిటి నివేదిక ఇవ్వక ముందే 13 మందికి జీతాల పెంపు అంతకు ముందు మరో ముగ్గురికి జీతాల పెంపుపై విచారణ జరపాలని కోరారు. ఇందులో కార్యాలయంలో కొందరు జీతాల పెంపు పొందిన వారి నుంచి రూ. 50 వేల వరకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ముట్టజెప్పినట్లు ఆరోపణలు ఉన్నట్లు వినతి పత్రంలో పొందు పరచారు. బాధ్యులపై చర్యలు తీసుకొని అర్హత కలిగిన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

# సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలి



స్పందనలో ప్రజలను అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్తో పాటు డీఆర్వో పద్మజ జిల్లా నలుమూలల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. స్పందన సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు ఏ ఒక్క దరఖాస్తు రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీకరించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 160 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్కు అర్జీలు సమర్పించారు.

# జగన్ ఇంటికి వెళ్లడానికి సిద్ధం



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సీఎం జగన్ ఇంటికి వెళ్లడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నాడన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జర్నలిస్టుపై వైసీపీ గూండాలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. 54రోజుల్లో జరిగే ఎన్నికల్లో జగన్ను ఓడించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే చంద్రబాబునాయుడకు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

# స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి :** స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ జి.సృజన, జేసీ నారపు రెడ్డి మౌర్యతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పంద అర్జీలను సత్వరమే పరిష్కరించేలా జిల్లా, మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. కలెక్టరేట్లోని ప్రభుతువ కార్యాలయ పునరుద్ధణ పనులు చాలా వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. సంబంధిత సిబ్బంది కార్యాలయాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్కు సంబంధించి మొత్తం ఉద్యోగుల డేటాను పూర్తి స్థాయిలో నమోదు చేయాలన్నారు. డీఆర్వో మధుసూదన్రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.



వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న యువత

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** కర్నూలు నగరంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. పాతనగరంలోని బండిమెంట్ట వద్ద శివాజీ మహారాజ్ విగ్రహ ర్యాలీ శోభయాత్రను యువపారిశ్రామికవేత్త టీజీ భరత్, కర్నూలు ప్రగతి సమితి నాయకులు హర్ష శోభయాత్రను ప్రారంభించారు. శోభయాత్ర నగరంలోని పూలబజార్ మీదుగా పెద్దమార్కెట్ నుంచి పాత బస్టాండు వైపుగా రాజ్విహార్కు చేరుకొని అంబేద్కర్ భవన్ వరకు కొనసాగింది. అంతకుముందు టీజీ భరత్ మాట్లాడుతూ హైందవ సిద్ధాంతం కోసం పాటుపడిన ఛత్రపతి శివాజీ నేటి యువతరానికి స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ హైందవ ధర్మాన్ని కాపాడేందుకు నడుం బిగించడం అభినందనీయమన్నారు. అలాగే రాంబొట్ల దేవాలయం వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఆలయ కమిటీ నాయకులతోపాటు స్థానిక ప్రజలు పూలమాలలేసి నివాలులర్పించారు.



శోభయాత్రలో పాల్గొన్న టీజీ భరత్

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



మృతి చెందిన పెద్ద దస్తగిరి

**కోవెలకుంట్లమేజర్,న్యూస్ః** అప్పులబాధ తాలలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘ టన సౌద రదిన్నె గ్రామంలో జరిగింది. ఎస్. ఐ వరప్రసాద్ వివరాల మేరకు మండలం లోని సౌదరదిన్నె గ్రామానికి చెందిన దూదే కుల పెద్ద దస్తగిరి (43) అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో విష గుళికలు తిని అపస్మారస్థితిలోకి పోవడంతో వెంటనే భార్య గమనించి కోవెలకుంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక ఆదివారం మృతి చెందినట్లు ఎస్.ఐ వరప్రసాద్ తెలిపారు. మృతుడు దూదేకుల పెద్ద దస్తగిరి గత 10సంవత్సరాల నుండి పొలం కౌలుకు తీసుకొని పంటలు పండించే వాడు. ఈ ఏడాది అప్పులు చేసి పంటలు సాగు చేయగా వర్షాభావ పరిస్థితులతో పంటలు పండ క అప్పులు ఎక్కువ కావడంతో అప్పుదారులు వెంటపడి అడుగుతుండటంతో దిగులుతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# మార్చి 3న పల్స్పోలియోను విజయవంతం చేయండి

**నంద్యాల నూనెపల్లె, మేజర్న్యూస్ :** జిల్లాలోని 0-5సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పల్స్ పోలియో నేషనల్ ఆమ్యునైజేషన్ డేపై జిల్లాస్థాయి అధికారులతో జిల్లా టాస్క్ఫోర్స్ కమి టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన నిర్వహిం చిన పల్స్పోలియోను విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలోని 0-5సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. 2,34,382మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. 3వ తేదీన వేయించుకోని పిల్లలకు 4,5తేదీలలో ఆరోగ్య సిబ్బంది బృందాలు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. అన్ని ప్రాంతాల్లో కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ పల్స్పోలియో కార్యక్రమంలో మార్చి 3వ తేదీ 1313 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 4,5వ తేదీలలో 2626 వైద్య బృందాల ద్వారా ఇంటింటికి తిరిగి మిగిలి పోయిన వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు